క్లుప్తంగా

పాఠశాలకు మెగాఫోన్ వితరణ



మెగాఫోన్ అందిస్తున్న దాతలు

ఎచ్చెర్ల: లావేరు మండలం బయ్యన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలకు పేరెంట్స్ కమిటీ సభ్యులు శనివారం మెగాఫోన్(మైక్‌సెట్) వితరణగా అందించారు. రూ.18 వేలు విలువైన ఈ పరికరాన్ని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు ఎం.షణ్ముఖరావు, కె.యాదగిరి, కె.సురేష్, కె.ఆదినారాయణ, వి.శంకరరావులు కలిసి హెచ్‌ఎం శ్రీనివాసరావు, టీచర్లకు ఈ మెగాఫోన్ అందజేశారు.

సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ



వెంకటరమణను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: లావేరు మండలం పాతకుంకాం పంచాయతీ సర్పంచ్ శెట్టికం వెంకటరమణ అనారోగ్యం బారిన పడటంతో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం పరామర్శించారు. ఈయనతో పాటు ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, నాయకులు ఉన్నారు.

సరుకుల వితరణ



సరుకుల ప్యాకెట్లు అందజేస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: రంజాన్ సందర్భంగా గూనపాలెంకు చెందిన ఇమ్రాన్ బాషా తన తండ్రి ఖలీల్ బాయ్ జ్ఞాపకార్థం సుమారు 600 మందికి సేమియా, పంచదారల శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జబినా బేగం, సురేష్, బాబ్జీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హ్యాపీనెస్ ప్రోగ్రాం



యోగ సాధన చేస్తున్న అభ్యాసకులు

శ్రీకాకుళం కల్చరల్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెద్దపాడు రోడ్డులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్రంలో ఈ నెల 7న ప్రత్యేక హ్యాపీనెస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రతినిధి డాక్టర్ కె.అమ్మన్నాయుడు, టీచర్ దేసూళ సురేంద్ర ఒకప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 7 గంటల వరకు యోగ సాధన జరుగుతోందని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 5 నుంచి 8.30 గంటల వరకు సత్సంగం, ప్రత్యేక ఆటపాటలతో కార్యక్రమం ఉంటుందని, ఆసక్తి గల వారు 79897 52675 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

వెంకన్నకు పుష్పాలంకరణ



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామిని పూలమాలలతో అలంకరించారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

నందీశ్వరుడికి క్షీరాభిషేకాలు



పూజలందుకు నందీశ్వరుడు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధిలో ఉన్న ఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయంలో త్రయోదశి సందర్భంగా శనివారం ప్రదోష కాలంలో మహానందీశ్వరుడికి క్షీరాభిషేకాలు చేశారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో నందీశ్వరుడు, ఉమారుద్రకోటేశ్వరుడికి ఏక కాలంలో అభిషేకాలు, మహా హారతి దర్శనాన్ని భక్తులకు కల్పించారు.

సంక్షేమ పాలనకే పట్టంకట్టండి

ఎచ్చెర్ల: ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం లావేరు మండలం కొత్తకోట, పోతయ్యవలస, వెంకటాపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా వెళ్లి ప్రభుత్వం చేపట్టిన ఐదేళ్ల సంక్షేమాభివృద్ధిని వివరించారు. ఉపాధి వేతనదారులను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి కంది నాని, ఎంపీపీ అమ్మాజమ్మ, ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, వైస్ ఎంపీపీలు, లుకలాపు శ్రీను, అలుపన రమణమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు దెశెట్టి తిరుపతిరావు, చాంద్ బాషా, శాంతాటి భాస్కరరావు, గొంటి యల్లంనాయుడు, కొంకెల్ల అప్పన్న, పరంధామయ్య, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో ఎంతో మంది పేదల కుటుంబాల్లో వెలుగులు వికసించాయని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయి కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రణస్థలం మండలం జె.ఆర్.పురం పంచాయతీ సీతంవలస సమీపంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి వేతనదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జేసీఎస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, నాయకులు ఇ.తిరుపతిరాజు, పి.సాయిరాం, దన్నాన సీతారాం, టేకి బ్రహ్మాజీ, రాయపురెడ్డి శ్రీనివాసరావు, పిన్నింటి గౌరినాయుడుపాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో మత్స్యకారులకు మేలు

గార: వైఎస్సార్‌సీపీ హయాంలోనే మత్స్యకారులకు మేలు జరిగిందని, బలరాంపురం గ్రామస్తుల సౌకర్యార్థం సముద్రం వరకు సీసీ రోడ్డు నిర్మించారని, మరోసారి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. శనివారం బలరాంపురం పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ధర్మాన ప్రసాదరావు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. మిగిలిన పార్టీల మాదిరిగా ఎన్నికల ముందు హామీలిచ్చి మరిచిపోయే సంస్కృతి వైఎస్సార్ సీపీలో లేదని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామని గుర్తు చేశారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయాలని సీఎం జగన్ చెబుతున్నారని, మీరంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షుడు కోనాడ నర్సింగరావు, మాజీ సర్పంచ్ కోనాడ నర్సింహులు, ముంజేటి కృష్ణమూర్తి, శిమ్మ ధర్మరాజు, ఎంపీటీసీ కోట రామారావు, యాళ్ల నారాయణమూర్తి, మత్స్యకార సంఘ సభ్యులు, గొంటి, బలరాంపురం వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: లావేరు మండలం పోతయ్యవలసలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఫ్యాన్ గుర్తుకే ఓటు..

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సతీమణి, రణస్థలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ అన్నారు. ఎచ్చెర్ల మండలం పెద్ద కొంగరాం, చిన్న కొంగరాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగనన్నను సీఎంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సహకార కార్పొరేషన్ చైర్‌పర్సన్, ఎచ్చెర్ల జెడ్పీటీసీ బల్లాడ హేమమాలినీ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, నాయకులు గుండ భాగ్యశ్రీ, పంచిరెడ్డి రాంబాబు, గుండ రవి, మాడుగుల జగదీష్, బొడ్డేపల్లి సుధాకర్, బోర సాయిరాం, నక్క కృష్ణమూర్తి పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న మహిళా నేతలు

శ్రీకాకుళం రూరల్ : మండలంలోని పొన్నాం బట్టేరు పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ మహిళా నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ధర్మాన ప్రసాదరావును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, సర్పంచ్ చిట్టి లలితా రవికుమార్, మూకళ్ల సుగుణ, డి.శార్వాణి పాల్గొన్నారు.



రణస్థలం: జె.ఆర్.పురంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న పిన్నింటి సాయికుమార్, నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: కొంగరాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి గొర్లె పరిమళ



గార: బలరాంపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

70 మంది గ్రామ వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందిస్తున్న వలంటీర్లు

జి.సిగడాం: జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి గ్రామ వలంటీర్లంతా సిద్ధంగా ఉన్నామని మాజీ ఎంఎల్‌ఏ కీర్తి గౌరీశంకరరావు అన్నారు. శనివారం జి.సిగడాం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓఓ కె.వెంకన్నబాబును కలిసి జి.సిగడాం, ఆనందపురం, నిద్దాం గ్రామాలకు చెందిన 70 మంది గ్రామ వలంటీర్లు రాజీనామ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న వల్లే గ్రామాల్లో వలంటీర్లకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. చంద్రబాబునాతోపాటు జనసేన, బీజేపీ నాయకులు వలంటీర్లు సేవలపై చిన్నచూపు చూసి కక్ష కట్టారని మండిపడ్డారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి, ఏసీజేఎస్‌ఏ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, నాయకులు చిత్తిరి మోహన్, బాలి రమేష్, దున్నా రాంప్రసాద్, మజ్జి రమణ పాల్గొన్నారు.



శ్రీకాకుళం పీఎన్‌కాలనీ:రాజీనామా పత్రాలతో వలంటీర్లు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): నగరంలోని 28వ డివిజన్‌లో సెవెన్ రోడ్డు జంక్షన్ సచివాలయం పరిధిలో వలంటీర్లు రాజీనామా చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్ల విషయంలో టీడీపీ నేతల వైఖరి సరికాదన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ : నగరంలో శనివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. పార్టీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, శింగుపురపు వెంకటరమణ, పొన్నాడ సంజీవరావు, పూజారి చెల్లయ్య, కోరాడ అప్పలరాజులు, శ్రీకాంత్, సాగర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

విశాఖ వెళ్లి పింఛన్లు అందజేత



అప్పన్నకు పింఛన్ అందజేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ ఈశ్వరరావు

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని అజ్జరాం పంచాయతీ దారపువానిపేటకు చెందిన ఉప్పాడ అప్పన్న అనారోగ్యంతో విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ ఈశ్వరరావు శనివారం ఆస్పత్రికి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందజేశారు.

జి.సిగడాం: మండలంలోని ఆనందపురం గ్రామానికి చెందిన ఆబోతుల రాము, ఆబోతుల సరస్వతి అనారోగ్యం కారణంగా విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి పైల జయరాం శనివారం ఆస్పత్రికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.



రాములుకు పింఛన్ అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి పైల జయరాం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలో శాంతిభద్రతలకు భంగం విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని శ్రీకాకుళం ఒకటో పట్టణ సీఐ లెంక సన్యాసినాయుడు అన్నారు. ఎన్నికల నేపథ్యంలో శనివారం దమ్మలవీధిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రచారాలు జరుగుతున్న సమయంలో వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తపడాలన్నారు. భావోద్వేగానికి గురై అలజడులు చేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా మద్యం, సారా, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడేంతవరకు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ బలివాడ గణేష్, ఇతర పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ సన్యాసినాయుడు

ఉపనిషన్మందిరంలో ఆధ్యాత్మిక ప్రవచనం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఉపనిషన్మందిరంలో 'యయాతి, కచ, దేవయాని చరిత్ర' అనే అంశంపై ఆదివారం ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా పి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఒకరి వయస్సు మరొకరు పుచ్చునే కథ యయాతి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మందిర సభ్యులు బి.కోమలరావు, ఎం.మోహనరావు, నిష్టల నర్సింహమూర్తి, ఎస్.నారాయణమూర్తి, మంగిపూడి శ్రీనివాసరావు, వి.కామేశ్వరరావు, బాబూరావు, పి.ఈశ్వరరావు పాల్గొన్నారు.



ప్రసాద్‌ను సత్కరిస్తున్న మందిర సభ్యులు

చలివేంద్రాలు ఏర్పాటు



సంతసీతారాంపురంలో చలివేంద్రం



పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో చలివేంద్రం



పెంట కూడలిలో చలివేంద్రం

ఎచ్చెర్ల క్యాంపస్/శ్రీకాకుళం అర్బన్/జి.సిగడాం: వేసవి ఎండల నేపథ్యంలో ఎచ్చెర్ల మండలం సంత సీతారాంపురం సచివాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం కార్యదర్శి బోర రమణయ్య ప్రారంభించారు. కుశాలపురం పంచాయతీ శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఎస్‌ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అధ్యక్షుడు సూర శ్రీనివాసరావు ప్రారంభించారు. జి.సిగడాం మండలం పెంట, లింగాపురం, పాగిరి వెళ్లే ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ పున్నాన సోనియా ప్రారంభించారు. కార్యక్రమంలో పున్నాన అక్కలనాయుడు, సురేష్, అనసూయ, పాల్గొన్నారు.

వేంకటేశ్వర వైభవం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలోని వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పట్నాల రామకృష్ణ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శత నామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. అనంతరం స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించారు.



పూజలందుకుంటున్న స్వామివారు

శాంతియుత ఎన్నికలే లక్ష్యం

గార: మండలంలోని తోనంగి, చినతోనంగి గ్రామాల్లో శనివారం సార్వత్రిక ఎన్నికల ముందస్తు చర్యల్లో భాగంగా కేంద్ర రక్షణ బలగాలు, సివిల్ పోలీసులు సంయుక్తంగా పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా, విధులకు ఆటంకం కలిగించినా క్రమశిక్షణా చర్యలు తప్పవని ఎస్‌ఐ కె.కృష్ణప్రసాద్ హెచ్చరించారు. ప్రతిఒక్కరూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.



తోనంగిలో పోలీసుల కవాతు

రక్తదాన శిబిరానికి స్పందన

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పద్మపూజిత ఆటో ఫైనాన్స్ ఉద్యోగులు, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 120 మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పి.రజనీకాంతరావు మాట్లాడుతూ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, సంస్థ ప్రతినిధులు ఫణికుమార్, ఆనంద్ గౌడ్, వెంకటేష్, కృష్ణ, హరికృష్ణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పి.చైతన్యకుమార్, చిన్మయరావు, నంది ఉమాశంకర్, జగదీశ్, సుజాత, జేసీఐ మొయిన్ ఉపాధ్యక్షుడు ఉర్లాం శివతేజ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ఉద్యోగులు

కళాకారులకు ప్రోత్సాహం అవసరం



బుర్రకథ ప్రదర్శన చేస్తున్న కళాకారులు

శ్రీకాకుళం కల్చరల్: కళాకారులను ప్రోత్సహించి కళలను ఆదరించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిర్‌లో రంగస్థల కళాకారుల నెలవారీ సాంస్కృతిక విభాగం 294వ నెల కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రదర్శించిన బుర్రకథా ప్రదర్శన అలరించింది. మెట్టవలసకు చెందిన మల్లికార్జున బుర్రకథ బృందం, సింహాద్రినాయుడు ట్రూప్ ఆధ్వర్యంలో 'శ్రీరామరాజ్యం' కథను చక్కగా గానం చేశారు. అంతకుముందు జరిగిన సభలో విజయవాడకు చెందిన మీడియా కో–ఆర్డినేటర్ గణేష్ బెహరా, దుంగ సుధాకర్‌లు మాట్లాడుతూ ప్రతినెలా కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనందరం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య గౌరవాధ్యక్షుడు ఎల్.రామలింగస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షుడు పన్నాల నర్సింహమూ ర్తి, కార్యదర్శి బి.రామచంద్రదేవ్, పొట్నూరు వెంకటరావు, పైడి సత్యవతి పాల్గొన్నారు.

8న దూసి ధర్మారావు జయంతి వేడుకలు

శ్రీకాకుళం కల్చరల్: ప్రముఖ కవి, రచయిత, పూర్వపు ఇంటాక్ కన్వీనర్ దూసి ధర్మారావు 74వ జయంతి వేడుకలు రెడ్‌క్రాస్ సొసైటీ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు దూసి ధర్మారావు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం రక్తదాన శిబిరం, సాయంత్రం సభ, లలిత సంగీత స్వరసుధ కార్యక్రమాలు, దేవగురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతా కల్యాణ్ అనురాగ నిలయం చిన్నారులకు నగదు పురస్కారాల ప్రదానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అభిమానులంతా పాల్గొనాలని కోరారు.

టాలీ కోర్సు సర్టిఫికెట్ల ప్రదానం



విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రిన్సిపాల్

శ్రీకాకుళం న్యూకాలనీ : శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అకౌంటింగ్ టాలీ సర్టిఫికెట్ కోర్సు ముగిసింది. దీంతో శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో విద్యార్థినులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాలీ సర్టిఫికెట్ కోర్సు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర్‌నారాయణ, కామర్స్ హెచ్‌ఓడి ఎల్.కృష్ణారావు, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, యాప్‌టెక్ ఫ్యాకల్టీ ఎన్.సంపత్‌కుమార్, అకడమిక్ కో–ఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, టి.ఆదిలక్ష్మి, కె.లలితాబాయ్, బి.సంతోషి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శని త్రయోదశి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు ఆలయాలలో నవగ్రహాల వద్ద శనీశ్వరునికి ప్రత్యేక తైలాభిషేకాలు శనివారం నిర్వహించారు. నక్కవీధి లోని ఉమాజలలేశ్వరస్వామి దేవాలయం, గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయం, కొన్నావీధి భీమేశ్వరాలయం వద్ద భక్తుల రద్దీ నెలకొంది.